తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-04- మే - 2025 | సంపుటి : 2 | సంచిక : 343 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## ఇస్రో స్పేస్ డాగ్‌ఫైట్ విజయంతో
# అంతరిక్షంలో మరో అడుగు ముందుకు

- స్పేడెక్స్ మిషన్ పురోగతిలో కీలక ముందడుగు
- డాకింగ్, అన్‌డాకింగ్ ప్రక్రియల విజయవంతం
- విద్యుత్ బదిలీ ప్రోగ్రామ్ విజయవంతం, హీటర్ ఎలిమెంట్ ప్రారంభం
- చైనా తరహాలో భారత సాంకేతిక ప్రదర్శన
- చంద్రయాన్-4, భారత అంతరిక్ష కేంద్రం వంటి ప్రాజెక్టులకు మార్గనిర్దేశం



వివరాలు 2లో..

# భారత్–అంగోలా బంధానికి కొత్త దిశ



వివరాలు 2లో..

- ద్వైపాక్షిక చర్చలు – హైదరాబాద్ హౌస్‌లో కీలక సమావేశం
- ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్, విదేశాంగ కార్యదర్శితో కలిసి అధ్యక్షుడు లౌరెంకోతో సమావేశం
- మోదీ-లౌరెంకో చర్చలు భారత-ఆఫ్రికా సంబంధాలకు కొత్త మార్గాలను వేస్తాయని విశ్వాసం
- సందర్శకుల పుస్తకంలో సంతకం చేసి గాంధీకి గౌరవం తెలిపిన అంగోలా అధ్యక్షుడు




# సముద్రంపై
# త్రిశూల శక్తి సందేశం

(న్యూ ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ ముదిరాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భారత నౌకాదళం ఓ శక్తివంతమైన సందేశాన్ని జాతికి ఇచ్చింది. సముద్రంలో గస్తీ వేసే సమయంలో తీసిన ఓ ఫోటోను నౌకాదళం సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది. ఆ చిత్రంలో ఐఎన్ఎస్ కోల్‌కతా, స్కార్పీన్ తరగతికి చెందిన జలాంతర్గామి, ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు కనిపించాయి.
'భారత నేవీ త్రిశూల శక్తి.. సముద్రంపై, లోపల, అలల మీద''అంటూ ఒక బలమైన క్యాప్షన్ జోడిస్తూ అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా ఉపయోగించారు. అయితే ఇటీవల ధ్రువ్ హెలికాప్టర్ల కార్యకలాపాలను నిలిపివేసిన నేపథ్యంలో, ఈ ఫోటో పాతదై ఉండవచ్చన్న అంచనాలు ఉన్నాయి.అయినప్పటికీ, ఇది నెట్టింట్లో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది. పహల్గాంలో ఏప్రిల్ 22న బైసరన్ లోయ వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దాడికి 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' అనే ఉగ్రసంస్థ ప్రమేయముందని భావిస్తున్నారు. ఇది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థగా గుర్తించబడింది. ఈ దాడి నేపథ్యంలో పాక్‌పై తీవ్రంగా స్పందించిన భారత ప్రభుత్వం సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం సహా పలు కీలక చర్యలు చేపట్టింది. ఇక నౌకాదళానికి సంబంధించిన ధ్రువ్ హెలికాప్టర్ల కార్యకలాపాలను మళ్లీ ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతిచ్చినప్పటికీ, ఆయుధ దళాల మధ్య నేవీకి మాత్రం ఇంకా స్పష్టమైన అనుమతి లభించలేదు. భారత నేవి స్కార్పీన్ తరగతికి చెందిన జలాంతర్గాములు భారత నేవీలో కీలకంగా మారాయి. ఇవి శత్రువుల యుద్ధ నౌకలను, జలాంతర్గాములను గుర్తించి దాడి చేయగలవు.
స్టెల్త్ లక్షణాలు కలిగి ఉండే ఈ జలాంతర్గాములు ఫ్రాన్స్ సహకారంతో రూపొందించబడ్డాయి. టోర్పెడోలు, నౌకా విధ్వంసక క్షిపణులతో సముద్రంలో శత్రువులకు భయాందోళన కలిగించగలవు. అలాగే ఐఎన్ఎస్ కోల్‌కతా భారత నౌకాదళంలోని శక్తిమంతమైన ప్రధాన డెస్ట్రాయర్‌లలో ఒకటిగా పేర్కొన్నారు. ఈ నౌక భద్రత, శక్తి సామర్థ్యాల్లో ఒక మైలురాయిగా నిలుస్తోంది. ఈ విధంగా, ఉగ్రదాడుల నేపథ్యంలో భారత నౌకాదళం తన శక్తి ప్రదర్శన ద్వారా దేశ రక్షణపై తాము ఎంత ముదుపుగా ఉన్నామనే విషయాన్ని స్పష్టం చేసింది.

## పేదలకే ఇళ్లు, నిబంధనలు ఉల్లంగించితే
# బిల్లులకు బ్రేక్



- నిబంధనల ప్రకారం 400-600 చ.అడుగుల మధ్యే ఇళ్ల నిర్మాణానికి అనుమతి
- 600 చ.అడుగులు దాటి బేస్‌మెంట్ వరకు పూర్తయిన 300 ఇళ్లకు తాత్కాలిక మినహాయింపు
- పైలట్ ప్రాజెక్టులో మాత్రమే మినహాయింపు వర్తింపు
- ప్రతి ఇంటిని ట్రాక్ చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం
- ఇళ్లు నిజమైన పేదలకే – అవినీతి లేని పారదర్శక విధానం
- ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు నాలుగు దశలలో విడుదల – ప్రతి సోమవారం చెల్లింపులు
- ఫేజ్ ప్రకారం పనులు పూర్తయ్యాకే బిల్లులు – ఒత్తిడికి లొంగే అవకాశమే లేదు
- నిబంధనలకు లోబడి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు – మంత్రి పొంగులేటి స్పష్టం

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు 400600 చ.అడుగుల మధ్యే నిర్మించుకోవాలని అలాంటి వాటికే ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి మండలంలోని ఓ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టామని అయితే కొన్ని ప్రాంతాల్లో 600 చ.అడుగులు దాటి నిర్మించుకుంటున్నారని అలాంటి వాటికి బిల్లులు హోల్డ్ లో పెట్టామన్నారు. అయితే వీటిని పడగొట్టడం కంటే ప్రస్తుతానికి 600 చ.అడుగులు దాటి బేస్ మెంట్ పూర్తయిన ఇళ్లకు ఈ సారికి మినహాయింపు ఇచ్చి రూ.లక్ష రిలీజ్ చేస్తామని చెప్పారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు మించిన విస్తీర్ణంలో బెస్ మెంట్ వరకు పూర్తయిన ఇళ్లు దాదాపు 300 వరకు ఉన్నాయని వీటికి మిహనహాయింపు ఇస్తామన్నారు.

మిగతా 3లో..

## కులాల సర్వే తప్ప, కులగణన జరగలేదు
### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

- ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీలకు అన్యాయం చేసినట్లు ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను కాకుండా కేవలం కులాల సర్వేనే నిర్వహించిందని ఆరోపణ
- "ఒకరు రిటైర్మెంట్‌లో, ఒకరు లీవ్‌లో, ఒకరు రెస్ట్‌లో" అంటూ కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్‌లను ఎద్దేవా
- మే 5న ఆదిలాబాద్, హైదరాబాద్‌లో 26 ప్రాజెక్టులకు శంకుస్థాపన



వివరాలు 2లో..

## పేదల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
### మంత్రి సీతక్క

- గోర్రెల పథకంలో స్కాం – బాధ్యులపై కఠిన చర్యలు
- పెండింగ్ లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ
- 4200 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- పోడు భూములకు సాగునీరు, పట్టాలు అందిస్తామని ప్రకటన
- మహిళల అభివృద్ధికి వడ్డీలేని రుణాలు



వివరాలు 2లో..



# రెండేళ్లలో దేవాదులను పూర్తి చేస్తాం
### మంత్రి ఉత్తమ్ కుమార్

- ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి సిద్ధం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన
- పంప్ హౌస్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రులు
- సాగునీటి సరఫరా కోసం పైప్‌లైన్ల కార్యకలాపాలు వేగవంతం
- విస్తృత సమీక్ష – ధాన్యం కొనుగోలు సహా కీలక అంశాలపై చర్చ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో భారీ వర్షం
### ఉక్కపోత నుంచి ఉపశమనం



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం జోరుగా కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోత, ఎండతీవ్రత, వేడితో బాధపడిన నగరవాసులకు ఉపశమనం లభించింది. ఉప్పల్, రామంతాపూర్, మేడిపల్లి, బోడుప్పల్ లలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి జోరువాన కురిసింది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్, బాగ్ లింగంపల్లి, రామ్‌నగర్, విద్యానగర్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, నాగారం ప్రాంతాల్లో వరుణుడు విలయ తాండవం చేశాడు. సాయంత్రం వేళ ఒక్కసారిగా చల్లబడిన వాతావరణంతో భాగ్యనగరవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

మిగతా 2లో..

## హైదరాబాద్‌కు చేరుకున్న మిస్ కెనడా



ఈ నెల 6వ తేదీ నుండి హైదరాబాద్ వేధికగా మిస్ వరల్డ్ అందాల పోటీలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ పోటీలకు వివిధ దేశాల నుండి సుందరీమణులు విచ్చేస్తున్నారు. ఇప్పటికే పలు దేశాల బ్యూటీలు భాగ్యనరంలో వాలిపోయారు. కాగా తాజాగా మిస్ కెనడా మిస్ ఎమ్మా డీనా కేథరిన్ మోరిసన్ హైదరాబాద్ కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఈ ముద్దుగుమ్మకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాలతో ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉంటే తెలంగాణ ప్రభుత్వం మిస్ వరల్డ్ అందాల పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల ద్వారా తెలంగాణ కల్చర్‌ను ఇతర దేశాలకు తెలిసేలా చేయాలని నిర్ణయించింది. తెలంగాణ పర్యాటక శాఖ దీనికోసం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల ఎనిమిదవ తేదీ వరకు పోటీలలో పాల్గొనే భామలు హైదరాబాద్ చేరుకోనున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. మే 31వ తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. ఆ రోజే విజేత ఎవరు అనేది తేలనుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రెండేళ్లలో దేవాదులను పూర్తి చేస్తాం

- ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి సిద్ధం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన
- పంప్ హౌస్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రులు
- సాగునీటి సరఫరా కోసం పైప్‌లైన్ల కార్యకలాపాలు వేగవంతం
- విస్తృత సమీక్ష – ధాన్యం కొనుగోలు సహా కీలక అంశాలపై చర్చ



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును పూర్తి చేయడమే మా ప్రథమ ప్రాధాన్య లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టు మొత్తాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు, జిల్లా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహా ఇతర ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను సందర్శించారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉన్నారు. పంప్ హౌస్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రులు అనంతరం దేవాదుల పంపు హౌజ్ లో వివిధ అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుంచి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్చాలను అందజేశారు.

దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటి పారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైప్ లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుంచి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటి పారుదల శాఖ ఈఎన్సీ అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## మంత్రి సీతక్క

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)



గొర్రెల పథకం, రైతు బంధు పథకం, ధరణి పలు పథకాల పేరుతో గత ప్రభుత్వం మోసం చేసిందని, వాటిని సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అన్యాయాలను అరికట్టి న్యాయంగా ప్రజలకు రావాల్సినవి అందిస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏజెన్సీ కొత్తగూడ, గంగారం మండలాల్లో సుడిగాలి పర్యటన పర్యటించి ముందుగా సాధి పెద్దపల్లి లో రామలింగేశ్వర గుడి నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. పోగుళ్లపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రేమేష్ కుటుంబాన్ని సీతక్క పరామర్శించారు. ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఉమ్మడి మండలాల లోని బత్తులపల్లి, కోమట్ల గూడెం గ్రామాలలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించనున్న 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రాలకు , ఎన్పీడీసీఎల్ అధికారులతో కలిసి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం అనేది పేదింటి ప్రజలకు ఒక వరమని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా సమీప గ్రామాలకు 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతుందని, గత ప్రభుత్వ కాలంలో కేవలం ఫామ్ హౌస్ లకి ఉచిత కరెంట్ ఇస్తే ,ప్రజా ప్రభుత్వం పేదల ఇంటికి మాత్రమే ఉచిత కరెంటు అందజేస్తుందని అన్నారు.

పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అండదండగా ఉంటుందని, మా ప్రభుత్వం ఉన్నవారికి కాకుండా పేదవారి కోసమే ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, త్వరలో పోడు భూములకు సాగునీరు అందించి, ఆ భూముల్ని సస్యశ్యామలం చేస్తామని రైతులకు వ్యవసాయానికి నాణ్యమైన కరెంట్ అందించడానికి కొత్తగా సబ్‌స్టేషన్‌లను నిర్మిస్తున్నట్లుగా ఆమె తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏజెన్సీ మండలాలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని పట్టాలు లేని పోడు భూములకు త్వరలో పట్టాలు ఇస్తామని అన్నారు.

ప్రభుత్వం పెట్టిన ప్రవేశ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ కావాలని బిఆర్ఎస్, బీజేపీ వాళ్ళు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకం ద్వారా కొత్తగూడ, గంగారం మండలాల్లో లబ్ధిదారులకు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఒక్కొక్క కుటుంబానికి 1000 నుంచి 1500 రూపాయలు ఆదా అవుతుందని తెలిపారు. ఈ రెండు మండలాల్లో 4200 కుటుంబాలకు ఉచిత విద్యుత్ వల్ల ప్రయోజనం పొందుతున్నారని గత ప్రభుత్వం 500 ఎకరాలు ఉన్న భూస్వాములకు ఫ్రీ ఇచ్చింది కానీ మేము పేదవారికి 200 యూనిట్ల కరెంటు ఫ్రీ ఇస్తే జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.

గొర్రెల స్కీం, లో స్కాం చేసిన బాధ్యులకు కఠినమైన చర్యలు ఉంటాయని ఎవరు ఎవరు లబ్ధిదారులు పెండింగ్ లో ఉన్నారో వారికి న్యాయం చేసి స్కాం చేసిన వారి ముక్కు పిండి వారికి అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ ఈ మహబూబాబాద్ జె.నరేష్,ఆపరేషన్ డి ఈ పి.విజయ్, కన్స్ట్రక్షన్ డిఈ సునీత, ఆపరేషన్ ఏ డి ఈ కవిత, కన్స్ట్రక్షన్ ఏ డి ఈ ఐలయ్య, ప్రణయ్, ఏ ఈ సురేష్ రమణ, శ్రీధర్, కొత్తగూడ, గంగారం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ లు పులసం పుష్పలత, ఈసం రామ, మాజీ ఎంపీపీ లు విజయ, సరోజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి, రూప్ సింగ్, మొగిలి, రాజేశ్వర్, మల్లెల రణధీర్, జనార్ధన్ రెడ్డి, బిట్ల శ్రీను, బొల్లు రమేష్ లావణ్య వెంకన్న,హాలవత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులాల సర్వే తప్ప, కులగణన జరగలేదు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయలేదని, కులాల సర్వే మాత్రమే చేసిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి విమర్శించారు. ఈ కులాల సర్వేతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి.. బీసీలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. శనివారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చట్టం ఆధారంగా జనాభా లెక్కలతోపాటు పక్కాగా కులగణనను చేపట్టనుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ‘బీఆర్ఎస్ నేతల్లో ఒకరు రిటైర్మెంట్‌లో ఉన్నారు. ఒకరు లీవ్‌లో ఉన్నారు. ఒకరు నడుము విరగ్గొట్టుకొని రెస్ట్‌లో ఉన్నారు (కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్‌లను ఉద్దేశించి)’అని ఎద్దేవా చేశారు. ఈ నెల 5న ఆదిలాబాద్, హైదరాబాద్‌లో రూ.5,416 కోట్లతో చేపట్టిన 26 ప్రాజెక్టుల పనులకు కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేస్తారని కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. తెలంగాణతో ముడిపడి ఉన్న 5 కారిడార్ల నిర్మాణానికి కేంద్రం లక్ష కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. 2014 వరకు తెలంగాణలో 2,500 కి.మీ జాతీయ రహదారులుంటే, ప్రస్తుతం 5,200 కి.మీలకు పెంచామని వెల్లడించారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత త్వరగా భూములను అప్పగిస్తే.. అంత వేగంగా రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారులు వెళ్తున్నాయని చెప్పారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం వేళ వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు ఈదురుగాలులు, వర్షంలో చిక్కుకున్నారు. ఈసీఐఎల్ పరిధిలో ఈదురుగాలులతో పాటు రాళ్ల వర్షం కురిసింది. కాప్రా పరిధిలోని పలు కాలనీల్లో ఈదురుగాలులకు కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయి. అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విద్యానగర్, అడిక్‌మెట్, గాంధీనగర్, బోలక్‌పూర్, కవాడీగూడా ప్రాంతాల్లో ఈదురు గాలులతో వర్షం మొదలైంది. తెలంగాణలోనూ పలుచోట్ల వర్షా లు పడుతున్నాయి. ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా గత 2 రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షా లు పడుతున్నాయి. ఈ అకాల వర్షా లు, ఈదురుగాలులతో చాలాచోట్ల మామిడి కాయలు రాలి చాలా నష్టం వాటిల్లుతోంది. అటు కల్లాల్లోని ధాన్యం తడిచి నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.



# ఇస్రో స్పేస్ డాగ్‌ఫైట్ విజయంతో అంతరిక్షంలో మరో అడుగు ముందుకు

- స్పేడెక్స్ మిషన్ పురోగతిలో కీలక ముందడుగు
- డాకింగ్, అన్‌డాకింగ్ ప్రక్రియల విజయవంతం
- విద్యుత్ బదిలీ ప్రోగ్రామ్ విజయవంతం, హీటర్ ఎలిమెంట్ ప్రారంభం
- చైనా తరహాలో భారత సాంకేతిక ప్రదర్శన
- చంద్రయాన్-4, భారత అంతరిక్ష కేంద్రం వంటి ప్రాజెక్టులకు మార్గనిర్దేశం

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అంతరిక్షంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. భూమికి సుమారు 500 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తున్న రెండు భారతీయ ఉపగ్రహాల మధ్య అత్యంత క్లిష్టమైన 'స్పేస్ డాగ్‌ఫైట్' తరహా విన్యాసాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. యుద్ధ విమానాలు గగనతలంలో ఒకదానికొకటి దగ్గరగా వచ్చి చేసే విన్యాసాలను పోలి ఉండటంతో దీనికి ఈ పేరు వచ్చింది. ఇటీవల చైనా కూడా ఇలాంటి ప్రయోగాలు చేసిన నేపథ్యంలో, ఇస్రో తాజా ప్రయోగం వ్యూహాత్మకంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇస్రో ప్రతిష్టాత్మక స్పేడెక్స్ (స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్‌లో భాగంగా ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. గంటకు 28,800 కి.మీ (బుల్లెట్ కన్నా 10 రెట్లు వేగం) వేగంతో ప్రయాణిస్తున్న 'ఛేజర్', 'టార్గెట్' అనే ఉపగ్రహాలు ఇందులో పాలు పంచుకుంటున్నాయి. ఇస్రో నియంత్రణలో స్వయంప్రతిపత్తితో పనిచేస్తూ, ఇవి ఒకదానికొకటి దగ్గరకు రావడం (రెండెజౌస్), సమీప కార్యకలాపాలను ఇప్పటికే పూర్తి చేశాయి. ఈ మిషన్‌లో రెండుసార్లు విజయవంతంగా డాకింగ్ (ఉపగ్రహాలను కలపడం), అన్‌డాకింగ్ (విడదీయడం) ప్రక్రియలను పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు ధృవీకరించాయి. ముఖ్యంగా రెండోసారి డాకింగ్ పూర్తిగా స్వయంప్రతిపత్తితో జరిగింది. ఏప్రిల్ 21న ఒక ఉపగ్రహం నుంచి మరో ఉపగ్రహానికి విజయవంతంగా విద్యుత్‌ను బదిలీ చేసి, దాని శక్తితో హీటర్ ఎలిమెంట్‌ను పనిచేయించారు. ఈ ప్రయోగాల తర్వాత కూడా ఉపగ్రహాల్లో దాదాపు 50 శాతం ఇంధనం మిగిలి ఉండటం విశేషం."అంతరిక్షంలో ఇస్రో ఈ విన్యాసాలతో సరైన సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికి నిదర్శనం" అని రిటైర్డ్ బ్రిగేడియర్ అన్షుమన్ నారంగ్ ప్రశంసించారు. చైనా వంటి దేశాలు ఇలాంటి సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న వేళ, భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో ముందడుగు వేయడం గమనార్హం.

స్పేడెక్స్ మిషన్‌తో, అంతరిక్షంలో డాకింగ్ సాంకేతికతను ప్రదర్శించిన నాలుగో దేశంగా (రష్యా, అమెరికా, చైనా తర్వాత) భారత్ నిలిచింది. ఈ విజయం భవిష్యత్ చంద్రయాన్4, ప్రతిపాదిత భారతీయ అంతరిక్ష కేంద్రం వంటి కీలక ప్రాజెక్టులకు బలమైన పునాది వేసింది. స్వయంప్రతిపత్తి డాకింగ్, విద్యుత్ బదిలీ విజయవంతం కావడం ఇస్రో సామర్థ్యానికి నిదర్శనం.




# భారత్–అంగోలా బంధానికి కొత్త దిశ

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

ప్రధాని మోదీ , విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మరియు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీలతో కలిసి , హైదరాబాద్ హౌస్‌లో అధ్యక్షుడు లౌరెంకోతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు . X పై ఒక పోస్ట్‌ను షేర్ చేస్తూ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఇలా రాశారు, "భారతదేశంఅంగోలా ప్రత్యేక సంబంధాన్ని పెంపొందించడం. ద్వైపాక్షిక చర్చలకు ముందు హైదరాబాద్ హౌస్‌లో అంగోలా అధ్యక్షుడు శ్రీ జోవో మాన్యుయెల్ గొన్‌కాల్వ్స్ లౌరెంకోను PM @narendramodi హృదయపూర్వకంగా స్వాగతించారు." అంతకుముందు, భారత పర్యటన సందర్భంగా EAMజైశంకర్ అంగోలా అధ్యక్షుడిని కూడా కలిశారు. ప్రధానమంత్రి మోదీ, అంగోలా అధ్యక్షుడి మధ్య జరిగిన సమావేశం భారతదేశం మరియు అంగోలా మధ్య సహకారాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భారతదేశంఆఫ్రికా సంబంధాలను కూడా బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. "భారతదేశ పర్యటన సందర్భంగా అంగోలా అధ్యక్షుడు జోవో మాన్యుయెల్ గొన్‌కాల్వ్స్ లౌరెంకోను కలవడం గౌరవంగా ఉంది. భారతదేశం పట్ల ఆయన హృదయపూర్వక భావాలకు మరియు మన భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మార్గదర్శకత్వానికి విలువ ఇవ్వండి. ఈరోజు సాయంత్రం ప్రధానమంత్రి @narendramodi తో ఆయన జరిపిన చర్చలు భారతదేశంఅంగోలా & భారతదేశంఆఫ్రికా సంబంధాలకు కొత్త మార్గాలను రూపొందిస్తాయని నమ్మకంగా ఉన్నాను." లౌరెంకోకు రాష్ట్రపతి భవన్ ముందు ప్రాంగణంలోఘన స్వాగతం లభించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ మరియు ఇతరులు కూడా హాజరయ్యారు. "గ్లోబల్ సౌత్ భాగస్వామికి ప్రత్యేక స్వాగతం. అంగోలా అధ్యక్షుడు శ్రీ జోవో మాన్యుయెల్ గొన్‌కాల్వ్స్ లౌరెంకో రాష్ట్రపతి భవన్ ముందు ప్రాంగణానికి చేరుకున్నప్పుడు ఆయనకు 21 గన్ సెల్యూట్ మరియు గార్డ్ ఆఫ్ హానర్ లభించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము @rashtrapatibhvn & PM @narendramodi లు సాదరంగా స్వాగతం పలికారు. లౌరెంకో రాజ్‌ఘాట్‌లోని మహాత్మా గాంధీ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచడం ద్వారా నివాళులర్పించారు. అంగోలా అధ్యక్షుడు మహాత్మా గాంధీ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన తర్వాత సందర్శకుల పుస్తకంలో కూడా సంతకం చేశారు. ఒక రోజు ముందు, లౌరెంకో ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్ర పర్యటన కోసం న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ప్రత్యేక స్వాగతం పలికారు.

## పేదలకే ఇళ్లు, నిబంధనలు ఉల్లంగించితే

# బిల్లులకు బ్రేక్



(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇది కేవలం బేస్ మెంట్ వరకు మాత్రమే మనిహాయింపు ఉంటుందని ఆపై జరిగే బ్రిక్స్ వర్క్ నిబంధనలకు అనుగుణంగా 400600 చ.అడుగులలోపు నిర్మిస్తేనే మిగతా బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ఈ మినహాయింపు కేవలం పైలట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం అవుతున్న ఇళ్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. న్యాక్ లో శిక్షణ పూర్తి చేసుకున్న 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లకు ఇవాళ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలని దీనిలో మరో మాట లేదని మంత్రి అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి ఇంటిని ట్రాక్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో వాడుతున్నామని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నాలుగు దశల్లో బిల్లులు చెల్లిస్తామన్నారు. ప్రతి సోమవారం అర్హులైన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించబోతున్నామని చెప్పారు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చివరకు మంత్రిగా నేను ఫోన్ చేసినా ఫేజ్ ల వారీగా వర్క్ పూర్తి కాకుండా బిల్లుల కోసం సిఫార్సు చేయవద్దని.. ఇంజినీర్లు ఫేజ్ 1 నుంచి ఫేజ్ 4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలపై టోల్ ఫ్రీ నెంబర్ ఇస్తామని దాని ఫోన్ చేసి వివరాలు చెప్పాలన్నారు. తప్పు జరిగిందని చెబితే చాలు బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. గృహనిర్మాణ శాఖకు మంచిపేరుతేవాలని ఇంజినీర్లకు సూచించారు.

## బంగారం కొనాలనుకుంటున్నారా..?



గత మూడు రోజులుగా దిగివస్తున్న బంగారం ధరలు ఈరోజు మరోసారి స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్, ఢిల్లీలో 22, 24 క్యారెట్ల బంగారం ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి కాస్త ఊరట కలిగిస్తున్నాయి పసిడి ధరలు భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో చెప్పక్కర్లేదు. ధర పెరిగినా.. తగ్గినా ఏమాత్రం లెక్కచేయకుండా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇక ఇప్పుడు పెళ్ళి సీజన్ కావడంతో శుభకార్యాల కోసం బంగారం విక్రయాలు మరింత పెరిగాయి. మరోవైపు గత కొన్ని రోజులుగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల బంగారం ధర లక్షకు చేరి పసిడి ప్రియులకు షాకిచ్చిన సంగతి తెలిసిందే. కానీ వారం రోజులుగా గోల్డ్ రేట్స్ నెమ్మదిగా దిగివస్తున్నాయి. నాలుగైదు రోజుల క్రితం భారీగా పడిపోయిన పసిడి ధరలు గత మూడు రోజులుగా స్వల్పంగా తగ్గుతున్నాయి. ఇప్పుడిప్పుడే దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్స్ తగ్గుముఖం పట్టాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన నగరాలు ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,510 ఉండగా.. ఈరోజు ఉదయం స్వల్పంగా తగ్గి రూ.95,500కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,540 వద్ద కొనసాగుతుంది. హైదరాబాద్?తోపాటు విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లోనూ ఇవే పసిడి ధరలు కొనసాగుతున్నాయి.

## ఇక అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే



అమెరికా మార్కెట్లో ఇకపై మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే ఎక్కువగా దర్శనమివ్వనున్నాయి. ఈ ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక వాటా భారత్ నుంచి దిగుమతి చేసుకోనున్నట్లు యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ వెల్లడిరచారు. అమెరికాలో విక్రయించే అధిక శాతం ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాట్, ఎయిర్‌పాడ్స్‌ను వియత్నాం ప్లాంట్ల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర మార్కెట్లలో విక్రయించే ఐఫోన్లను మాత్రం చైనా నుంచి సమీకరించనున్నట్లు ఈ మార్చితో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం అనలిస్ట్ కాల్ కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల అనిశ్చితి నేపథ్యంలో యాపిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సుంకాలతో జూన్ క్వార్టర్‌లో 90 కోట్ల డాలర్ల (రూ.7,650 కోట్లు) మేర భారం పడవచ్చని కంపెనీ అంచనా వేసింది. యాపిల్ అక్టోబరు నుంచి తదుపరి సెప్టెంబరు వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ అధ్యయన నివేదిక ప్రకారం.. యాపిల్ గత ఏడాది అమెరికా మార్కెట్లో 7.59 కోట్ల ఐఫోన్లను విక్రయించింది. భారత్‌లో తయారవుతున్న యాపిల్ ఐఫోన్లలో అధిక శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. ఈ ఫిబ్రవరి 28తో ముగిసిన మూడు నెలల్లో మన ఐఫోన్ల ఎగుమతుల్లో అమెరికా వాటా 81.9 శాతంగా ఉంది. మార్చిలో ఇది 97.6 శాతానికి పెరిగింది




## భారత వృద్ధికి

# యుఎస్ టారిఫ్‌ల దెబ్బ

భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా టారిఫ్‌లు ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జిడిపి అంచనాలను 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.3 శాతానికి పరిమితం చేసింది. వచ్చే 202627లోనూ వృద్ధి 6.5 శాతంగానే ఉండొచ్చని విశ్లేషించింది. ఇంత క్రితం ఈ అంచనాలు వరుసగా 6.5 శాతం, 6.7 శాతంగా ఉన్నాయి. ఇటీవల ఆర్‌బిఐ కూడా 202526లో భారత వృద్ధి రేటు 6.7 శాతం నుంచి 6.5 శాతానికి కోత పెట్టింది. అమెరికా విధానాలతో నెలకొన్న వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో జిడిపి అంచనాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇది తీవ్ర మందగమనానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరించడం, ట్రంప్ విధానాలపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు నెలకొనడంతో పెం చిన టారిఫ్‌లను 90 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్ సహా ఇతర దేశాల వృద్ధి అంచనాలను ఎస్‌అండ్‌పి వెల్లడిరచింది. అమెరికా, కెనడా, యూరప్, జర్మనీ, ఇటలీ, చైనా, జపాన్, బ్రిటన్ దేశాలపై టారిఫ్‌ల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ ఏడాది అమెరికా జిడిపి 60 బేసిస్ పాయింట్లు (0.60 శాతం) తగ్గి 1.5 శాతానికే పరిమితం కానుందని పేర్కొంది. వచ్చే ఏడాది 1.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. ''అమెరికా దిగుమతి సుంకాల పెరుగుదల, వాణిజ్య ప్రతీకారం, కొనసాగుతున్న రాయితీలు, తదనంతరం మార్కెట్ల అల్లకల్లోలం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థలను ఆందోళనకు గురి చేస్తోన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ గ్లోబల్ చీఫ్, ఎకనామిస్ట్ పాల్ గ్రుయెన్ వాల్డ్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలలో వృద్ధి తగ్గుదలకు ప్రమాదం పెరిగినప్పటికీ, అలాగని భారీ మందగమనం ఉంటుందని భావించడం లేదన్నారు. అదే విధంగా ఈ సమయంలో అమెరికా మాంద్యాన్ని ఊహించలేమన్నారు.

## హోమ్‌లోన్ తీసుకునే వారికి

# ఎల్‌ఐసీ గుడ్‌న్యూస్


భారతదేశంలోని ప్రజలకు సొంత ఇల్లు అనేది ఓ ఎమోషన్. సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు చాలా మంది కుటుంబాలు తమ పొదుపుతో పాటు లోన్ తీసుకుని మరీ ఇంటి నిర్మాణానికి పూనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇలా లోన్ తీసుకునే వారికి ఎల్‌ఐసీహెచ్‌ఎఫ్‌ఎల్ గుడ్‌న్యూస్ చెప్పింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఎల్‌ఐసీహెచ్‌ఎఫ్‌ఎల్ గృహ రుణ రుణ రేటుకు బెంచ్‌మార్క్‌ను 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) తగ్గించింది. ఈ రేటు తగ్గింపు వల్ల ఇప్పటికే ఉన్న రుణగ్రహీతలతో పాటు కొత్త గృహ రుణ గ్రహీతలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఎల్‌ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9, 2025న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 0.25 శాతం తగ్గించిన తర్వాత గృహ రుణ బెంచ్‌మార్క్‌లో ఈ రేటు తగ్గింపు ప్రకటించారు. ఎల్‌ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా గృహ రుణాలకు వడ్డీ రేటు ఇప్పుడు 8 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఈ రేటు తగ్గింపు కారణంగా గృహ రుణ వడ్డీ మొత్తం మరింత అందుబాటులోకి వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ 28 నుంచి



అమల్లోకి వచ్చాయి. సాధారణంగా గృహ రుణాలను రెండు వర్గాలుగా వర్గీకరిస్తూ ఉంటారు ఫిక్స్‌డ్ రేటు గృహ రుణాలు, ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలు. ఈ రేటు తగ్గింపు ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలకు ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్లోటింగ్ వడ్డీ రేటు గృహ రుణం బెంచ్‌మార్క్ రేటుపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి బెంచ్‌మార్క్ రేటు మారినప్పుడల్లా వడ్డీ రేటు సవరించి కొత్త వడ్డీ రేటును వసూలు చేస్తారు. సాధారణంగా ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో వచ్చే గృహ రుణాలు పోలిస్తే ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు చౌకగా ఉంటాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల కంటే 1 శాతం నుంచి 2.5 శాతం వరకు ఎక్కువగా ఉంటాయి. ఫ్లోటింగ్ వడ్డీ రేటులో పెరుగుదల, తగ్గుదల తాత్కాలికమే, ఎందుకంటే ఇది మార్కెట్ ట్రెండ్‌లు, బెంచ్‌మార్క్ రేట్ల కదలిక మరియు బ్యాంక్ నిర్ణయించిన దాని ప్రకారం మారుతుంది. గృహ రుణాలు, ఇతర రుణాలు ఇప్పుడు బెంచ్‌మార్క్ రెపో రేటుతో అనుసంధానించి ఉంటాయి. కాబట్టి ఆర్‌బీఐ రెపో రేటుపై తీసుకునే నిర్ణయం మేరకు మీ గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి.

## ఆ ప్రభుత్వ స్టాక్‌లో పెట్టుబడితో రాబడి వరద..

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాలు మారాయి. ముఖ్యంగా స్థిర ఆదాయాన్ని ఇచ్చే చిన్న మొత్తాల పొదుపు పథకాలతో కాకుండా రిస్క్ ఎక్కువైనా పర్లేదని మంచి రాబడినిచ్చే స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడికి తక్కువ రిస్క్ ఉండడంతో పాటు రాబడినిచ్చే మంచి స్టాక్స్ కోసం యువత అన్వేషిస్తున్నారు. ఇలాంటి వారికి ఓ ప్రభుత్వ రంగ స్టాక్ అధిక రాబడి నిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక రాబడి అవకాశాల కోసం చూస్తున్న పెట్టుబడిదారులు ప్రభుత్వ మద్దతు ఉన్న స్టాక్‌ను ఎంచుకోవడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కేవలం ఒక నెలలోనే 49 శాతం వరకు రాబడిని అందించిందని వివరిస్తున్నారు. ఈ కంపెనీ మార్చి త్రైమాసికంలో బలమైన పనితీరుతో మెరుగైన రాబడిని అందించింది. ముఖ్యంగా దాని శుద్ధి విభాగంలో ఇది లాభాలను, పెట్టుబడిదా



రుల విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌ను 34 మంది విశ్లేషకులు కవర్ చేస్తున్నారు. వారిలో 22 మంది దీనికి 'కొనుగోలు' రేటింగ్ ఇచ్చారు. ఏప్రిల్‌లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 10 డాలర్లు తగ్గితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇండియన్ ఆయిల్ ఇన్వెంటరీ నష్టానికి దారితీయవచ్చని ఓ ప్రముఖ పరిశోధన సంస్థ తన నివేదికలో పేర్కొంది. రిఫైనింగ్ మార్జిన్‌లో కొంత బలహీనత ఉన్నప్పటికీ ఈ కంపెనీ మార్కెటింగ్ మార్జిన్‌లో గణనీయమైన పెరుగుదల కనిపించింది. మార్చి త్రైమాసిక ఫలితాల తర్వాత నిర్వహణ లాభం అంచనాలు వరుసగా 15 శాతం నుంచి 17 శాతం వరకు ఉండవచ్చునిన ఇపుణులు చెబుతున్నారు. అలాగే ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ కూడా ఈ స్టాక్‌కు 'కొనుగోలు' రేటింగ్ ఇచ్చి దాని ప్రస్తుత ధర కంటే దాదాపు 49 వాతం ఎక్కువ ధరను రూ.205గా నిర్ణయించింది. ఇండియన్ ఆయిల్ స్టాక్‌ను 'వ్యూహాత్మక ఆట'గా మోర్గాన్ స్టాన్లీ కంపెనీ అభివర్ణించింది. ఈ స్టాక్ రాబోయే 30 రోజుల్లో గణనీయమైన లాభాలను అందిస్తుందని పేర్కొంటుంది. వంట గ్యాస్‌పై నష్టాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత స్థిరమైన ఇంధన ధరలను సంస్థ అంచనా వేస్తోంది. ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్టాక్ ఎన్‌ఎస్‌ఈలో రూ.142.50 వద్ద ట్రేడవుతోంది. అంటే దాదాపు ఇది 3.37 శాతం పెరిగింది. గత నెలలో స్టాక్ ధర దాదాపు తొమ్మిది శాతం పెరిగింది. 2025లో ఇప్పటివరకు ఇండియన్ ఆయిల్ స్టాక్ 4 శాతం బలపడిరది, అయితే గత సంవత్సరంతో పోలిస్తే ఇది 17 శాతం తగ్గింది.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# నేడే నీట్ పరీక్ష



**పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో నేడు (ఆదివారం) జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణకు అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఈ పరీక్షను పకడ్బందీగా చేపట్టేందుకు ముందస్తుగా చర్యలు తీసుకున్నారు. పరీక్ష నిర్వహణకు హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఆయా కేంద్రాలలో పరీక్ష కోసం చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు అక్కడ పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం, నగరం లోని తన క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథక 163 మంది లబ్ధిదారులకు కోటి 63 లక్షల 18 వేల 900 రూపాయలు గల చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కాపాడుకునేందుకు అందరూ ఏకం కావాలి

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని**

**మహబూబాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పాలకుర్తి నియోజక వర్గం,తొర్రూర్ మండలం,హరిపిరాల గ్రామంలో జరిగే జై భీమ్,జై బాపు,జై సంవిధన్ భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జై బాపు,జై భీమ్,జై సంవిధన్ కార్యక్రమ పాలకుర్తి ఇంచార్జ్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..దేశాన్ని పరీక్షించుకుందాం అనే నినాదాలు తో ముందుకు సాగారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని,ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని,అహింస శాంతి సిద్ధాంతాలను కాపాడుకునేందుకే ఏఐసీసీ ఉద్యమ కార్యచరణను రూపొందించిదాని,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కాపాడుకునేందుకు అందరూ ఏకం కావాలని,పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కార్ రాజ్యాంగాన్ని అనుగదొక్కాలని చూస్తుందని,అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను దేశ ప్రజలు ఎవ్వరు మర్చిపోరని,తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చూపిస్తున్న వివక్ష రాజ్యాంగ విరుద్ధమని,బీజేపీ నిరంకుశ పాలనతో ప్రజలు విసిగిపోతున్నారని,రానున్న రోజులలో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు.





# సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

**రాష్ట్ర సాగునీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు**

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామ శివారులోని దేవాదుల పంప్ హౌస్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి,కె ఆర్ నాగరాజు,మేయర్ గుండు సుధారాణి లతో కలిసి శనివారం రోజున పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌస్ పనుల పురోగతి ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన సాగునీరు,ధాన్యం కొనుగోలు ఇతర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలియజేశారు.దేవాదుల మూడు పైపులైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాదుల పంపు హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సాగునీటి పారుదల శాఖ ఈఎన్సీ అనిల్ కుమార్, సి ఈ అశోక్ కుమార్,హనుమకొండ జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బైరి విజయ్‌కు ఘన సన్మానం

**కోరుట్ల, తెలంగాణ ముచ్చట్లు:**

సామాన్యుల హక్కులకు బాసటగా నిలవాలన్న లక్ష్యంతో కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీని స్వేచ్ఛ సామాజిక సంస్థ తరఫున ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కస్తూరి రమేష్, కార్యదర్శి కొంపెల్లి సురేష్‌తోపాటు కార్యవర్గ సభ్యులకు శనివారం సి. ప్రభాకర్ గ్రంథాలయంలో సన్మాన సభ జరిగింది.

సభకు స్వేచ్ఛ సాహిత్య సామాజిక సంస్థ అధ్యక్షుడు రాస భూమయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ, “న్యాయవాదులు తమ వృత్తిపట్ల నమ్మకంతో, దేశ పౌరుల హక్కులను పరిరక్షించే క్రమంలో కోర్టుల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు,” అని పేర్కొన్నారు. కోరుట్లలో నిర్మాణంలో ఉన్న కోర్టు భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని నూతన కమిటీని కోరారు. ప్రెస్ డే సందర్భంగా పాత్రికేయులు అల్లె రాము, సాంబారు మహేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చెన్న విశ్వనాథం, పొటారికారి శ్రీనివాస్, బద్ది నర్సయ్య, కడకుంట్ల సదాశివ్, గొనె సదానందం, పషియెద్దిన్, నాగనిర్మల, రాసబత్తుల రాజశేఖర్, సంస్థ నాయకులు రుద్ర నాగరాజు, రాస గౌతం, శ్యామ్ సుందర్, భూపెల్లి నగేష్, ముల్క ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రతి 10 నిమిషాలకు బస్సు సేవలు

**చెంగిచెర్ల, తెలంగాణ ముచ్చట్లు:**

చెర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరే రైలు ప్రయాణికుల రవాణా సౌలభ్యం కోసం ప్రత్యేక బస్సు సేవలు అందుబాటులో ఉన్నాయని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కె. కవిత తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉదయం 4.20 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు బస్సు ఒకటి నడుస్తోందని పేర్కొన్నారు.

మణుగూరు, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లు రోజూ చెర్లపల్లికి చేరుతున్న నేపథ్యంలో ప్రయాణికుల కోసం వివిధ దిశలకు బస్సు సేవలు కొనసాగుతున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

- 250సీ రూట్: చెర్లపల్లి - మల్లాపూర్ - హబ్సిగూడ - సికింద్రాబాద్, ప్రతి 10 నిమిషాలకు.
- 71ఏ రూట్: చెర్లపల్లి - ఉప్పల్ - చార్మినార్, ఉదయం 5.20 నుండి రాత్రి 8.40 వరకు, ప్రతి 20 నిమిషాలకు.
- పటాన్ చెరువు బస్సు: చెర్లపల్లి నుండి ఉదయం 4.25 - రాత్రి 9.50 వరకు, ప్రతి 30 నిమిషాలకు. తిరుగు ప్రయాణం పటాన్ చెరువు నుండి ఉదయం 6.00 - సాయంత్రం 3.15 వరకు.



- 18హెచ్ రూట్: చెర్లపల్లి - ఇసీఐఎల్ - సికింద్రాబాద్, ఉదయం 4.30 - సాయంత్రం 7.00 వరకు, ప్రతి 10 నిమిషాలకు.
- 300 రూట్: చెర్లపల్లి - ఉప్పల్ - ఎల్బీనగర్ - మెహిదీపట్నం, ఉదయం 3.30 - సాయంత్రం 4.30 వరకు.
- 113ఎఫ్ రూట్: చెర్లపల్లి - ఉప్పల్ - రామంతాపూర్ - హిమాయత్‌నగర్ - బోరబండ, ఉదయం 8.35 - రాత్రి 7.35 వరకు.

ప్రస్తుతం 139 బస్సులు సేవలందిస్తుండగా, ఇటీవల మరో 123 బస్సులను ప్రారంభించామని కవిత తెలిపారు. రైలు ప్రయాణికులు ఈ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఆర్టీఐ ఫోరమ్ పెద్దమందడి మండలం అధ్యక్షులు గా నక్క కృష్ణ యాదవ్ నియామకం

**- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ పెద్దమందడి మండలం అధ్యక్షులుగా అల్వాల్ గ్రామానికి చెందిన నక్క కృష్ణ యాదవ్ నియమితులయ్యారు.ఈ మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి. రవికుమార్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.సహా చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత,జవాబుదారితనం సాధ్యమన్నారు.తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.





## ఘనంగా బీరప్ప జాతర బోనాలు

**జహీరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో బీరప్ప జాతర ను గ్రామస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు ఆధ్వర్యంలో బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. బీరప్పకు బోనాలు, నైవేద్యాలు సమర్పించి,ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీటీసీ గుండప్ప మాట్లాడుతూ.. పంటలు బాగా పండాలని,గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ సిద్ధన్న వినయ్ గ్రామపెద్దలు గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.



## తెలంగాణ పునర్నిర్మాణం ప్రారంభమైంది

**-ప్రజల ఆశయాలకు న్యాయం జరుగుతోంది**

**-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి**

**కూకట్ పల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

నీళ్లు నిధులు నియామకాలు అంటూ ఉద్యమం ప్రారంభించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ ప్రజలు గత పాలనలో మోసపోయారని కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి ఆరోపించారు.ఉద్యమ విరసం కోల్పోయిన రాష్ట్రాన్ని పునః నిర్మించేందుకు ప్రజలు కాంగ్రెస్‌కు తిరిగి మద్దతిచ్చారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా శివ సోదరి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకవైపు అప్పులు తీర్చుకుంటూనే, మరోవైపు 'రైజింగ్ తెలంగాణ' పేరుతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు రాష్ట్రంపై ఆసక్తి చూపుతూ పెట్టుబడులు పెడుతున్నారని,దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకమే కారణమని వ్యాఖ్యానించారు. ప్రజా పాలనలో భాగంగా పేదలకు రేషన్ కార్డులు,సన్న బియ్యం ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతున్నాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కలుగుతున్నాయని చెప్పారు. మహిళల సాధికారత కోసం మధ్యతరగతి పరిశ్రమలకు ప్రోత్సాహం,పెట్రోలు బంకుల ఏర్పాటుకు రుణాల మంజూరు జరుగుతోందని వివరించారు. యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' కింద రూ.4 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు.'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రపంచ స్థాయిలో పోటీపడే స్థాయికి వెళ్ళుతోందన్నారు. రా కదిలిరా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమవుదాం అంటూ ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం-04- మే 2025
వరంగల్


# దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది

- సన్న బియ్యం పంపిణీతో 84 శాతం నిరుపేదలకు ఆకలి తీరుతోంది
- ధాన్యం పండించడంలో ఉమ్మడి రాష్ట్రంలోని రికార్డును అధిగమించాం
- రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- భారీ స్థాయిలో భద్రకాళి చెరువు పునరుద్ధరణ,సుందరీకరణ పనులు
- రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా సాగునీటిపారుదల, పౌర సరఫరా శాఖలపై సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్కలతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సాగునీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీటిపారుదల శాఖ అభివృద్ధి పనుల పురోగతి, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ ను కూడా సందర్శించడం జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పంటలను స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండని వరి పంట తెలంగాణలో వానాకాలం, యాసంగిలో పంటలు పండించారన్నారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. రబీ, యాసంగి సీజన్లకు సంబంధించి సన్న ధాన్యానికి 500 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ రెండు సీజన్లలో తెలంగాణలో పండినంత ధాన్యం ఉమ్మడి రాష్ట్రంలో పండలేదన్నారు. 80 నుంచి 84% జనాభా కు సన్న బియ్యంతో భోజనంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదని అన్నారు. అధికారులు వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామన్నారు. 3 లక్షల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఎఫ్సీఐకి ధాన్యం అమ్మే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. ప్రభుత్వం సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చే విధంగా ఐదు లక్షల ఎకరాలకు వచ్చే విధంగా సాగునీరు నిరంతర అందించేలా ముందుకెళుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పష్టమైన ప్రణాళికతో రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. ఇప్పటివరకు రెండున్నర లక్షల వరకు ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. దేవాదుల పూర్తి చేసి ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క బ్యారేజ్ కు తెలంగాణ రాష్ట్రానికి గోదావరి నది జలాలను 40% పైగా నీటిని కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు చత్తీస్గడ్ ముఖ్యమంత్రితోను చర్చించినట్లు తెలిపారు. ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు సంవత్సరానికి 23 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అవసరమైన నిధులను కేటాయించి పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సాగునీటి పారుదల శాఖను అలోపేతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు సూచించిన విధంగా సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు అంశంపై సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా ఇరిగేషన్ అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను, ఆగివున్న పనులన్నింటిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి రైతన్నలకు సస్యశ్యామలంగా నిరందించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు అధికారులతో సమీకక్షించినట్లు తెలిపారు. వర్షాకాలంలో ఏవిధంగా ధాన్యం పండించారో అదేవిధంగా వేసవిలో కూడా ధాన్యం పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల అందించిన పండించిన ధాన్యాన్ని సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.

భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులు ప్రభుత్వం చిత్తశుద్ధి చేస్తుందన్నారు. భద్రకాళి పురాతన చెరువని, 50% పనులు పూర్తి అయ్యాయని అన్నారు. రెండు జిల్లాల కలెక్టర్లు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఇది అధికారుల పనితీరు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. జంట నగరాలు అద్భుతమైన ట్యాంకు అని, బ్యాలెన్స్ వర్క్ ను షార్ట్ టెండర్లను పిలిచి పూర్తి చేస్తామన్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు పనులు పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో గిరిజన గ్రామాలు అధికంగా ఉన్న దృష్ట్యా ఆయా గ్రామాల పరిధిలో వాగులు ఉన్నందున చెక్ డ్యామ్ లను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి కాలువల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా తమ తమ నియోజకవర్గాలలోని సాగునీటి కాలువలు, చెరువులు, వాగులు, సాగునీటికి ఇబ్బందులు, తదితర సమస్యలను మంత్రుల దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, భూపాలపల్లి, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కె ఆర్ నాగరాజు, సత్యనారాయణ రావు, మురళి నాయక్ మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటిపారుదల శాఖకు సంబంధించి ఎమ్మెల్యేలు సూచించిన అంశాలపై ఈఎన్సీ అనిల్ కుమార్, అశోక్ కుమార్ వాటి పరిష్కారానికి తీసుకోనున్నట్లు ఉన్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ ప్రావీణ్య, సత్య శారద, అద్వైత్ కుమార్ సింగ్ , దివాకర్ టిఎస్, రిజ్వాన్ భాషా షేక్, రాహుల్ శర్మ,అదనపు కలెక్టర్లు, సాగునీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**భద్రకాళి చెరువు పూడికతీతను పరిశీలించిన మంత్రులు.**

రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగరంలోని భద్రకాళి చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పూడికతీత పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను మంత్రులు అడిగి తెలుసుకున్నారు. పూడికతీత పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను మాత్రులు ఆదేశించారు.



## చలివేంద్ర ప్రారంభించిన రవికుమార్ యాదవ్

**కూకట్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్ డివిజన్ 123 పరిధిలో జాతీయ రహదారి వద్ద కళామందిర్ బస్ స్టాప్‌లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వీరూ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వీరి ఆహ్వానంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం బీజేపీ నాయకులతో కలిసి పౌరులకు నీటిని అందించారు.

ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, "వేసవి తీవ్రత మధ్య రహదారిపై ప్రయాణించే బాటసారులకు ఈ చలివేంద్రం ఉపశమనం కలిగిస్తుంది. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలి," అని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీసీ మోర్చా, ఏసీ మోర్చా, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై నిరంతర పోరు అవసరం

- ఘనంగా ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం
- టి. సత్య ప్రసాద్, సల్మాన్ బిగ్ ఎఐవైఎఫ్ అధ్యక్షా,కార్యదర్శి

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా నాయకులు టి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసీఐఎల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ ఎం. యోగిత జెండా ఎగురవేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బిగ్, కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, "దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి. యువతలో అభ్యుదయ భావజాలాన్ని, నైతిక విలువలను, మానవతా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఎఐవైఎఫ్ కృషి చేస్తోంది," అని తెలిపారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, సుభాష్‌చంద్రబోస్ వంటి మహనీయుల ఆదర్శాలను కొనసాగిస్తూ, స్వాతంత్ర్యోద్యమం నుంచి నేటి వరకు యువత కోసం ఎఐవైఎఫ్ పోరాటం సాగిస్తోందన్నారు. 1959 మే 3న ఏర్పాటు అయిన ఎఐవైఎఫ్, నల్లదొరల దోపిడీకి ప్రతిఘటిస్తూ యువజన ఉద్యమాలను ముందుకు నడిపిస్తోందని తెలిపారు.

పనిహక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించి, సమగ్ర యువజన విధానం రూపుదిద్దుకోవాలి. విద్య, వైద్య రంగాల వాణిజీకరణను వెంటనే నిలిపివేయాలని, అవినీతిని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. "ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలి. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్టును రూపొందించి అమలు చేయాలని మనం కోరుతున్నాం," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, నాయకులు సాయి, స్వప్న, హారిక, ఫరా ఫాతిమా, మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఈ. సతీష్ కుమార్, మహేష్ బాబు, ఎండి. హాజిమ్, సోయల్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం జిల్లా ఎస్పీ

- వనపర్తి జిల్లా రావుల గిరిధర్

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు :**

నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో పెద్దమందడి ఎస్సై, శివకుమార్ చొరవతో అమ్మపల్లి గ్రామస్తులైన జగదేశ్వర్ రెడ్డి, సత్యారెడ్డి మరియు గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు ,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు షాపుల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలో ఏర్పాటుకు సహకరించిన అమ్మపల్లి గ్రామస్తులైన జగదేశ్వర్ రెడ్డి, సత్యారెడ్డి లను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ,రాంబాబు, పెద్దమందడి ఎస్ఐ శివకుమార్, సర్పంచ్ రమేష్, బాలు , పంచాయతీ కార్యదర్శి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## యువతకు విద్య, వైద్య, ఉపాధి హక్కుల కల్పనలో పాలకులు విఫలం

- మత ఛాందసానికి వ్యతిరేకంగా యువత పోరాడాలి
- ఘనంగా ఎఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కల్లూరు ధర్మేంద్ర,ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**



యువతకు విద్య, వైద్య, ఉపాధి హక్కులను కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు. మత ఛాందస విధానాలకు వ్యతిరేకంగా యువత కఠినంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద నిర్వహించిన ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో యువజన సంఘ జెండా ఎగురవేసి, దేశ సమైక్యత, సార్వభౌమాధికార రక్షణకు ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా ధర్మేంద్ర మాట్లాడుతూ, దేశాన్ని పట్టిపీడించిన తెల్లదొరల్ని తరిమిన యువతనే, ఇప్పుడు నల్లదొరల దోపిడీకి ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో అభ్యుదయ భావాల్ని, మానవత్వాన్ని, దేశభక్తిని పెంపొందించేందుకు ఎఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. 1959 మే 3న స్థాపితమైన ఎఐవైఎఫ్, అనేక ఉద్యమాల వేదికగా యువ హక్కుల సాధనకు పాటుపడుతోంది అన్నారు.

నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మతపరమైన విధానాల్ని ప్రోత్సహిస్తూ యువతను దారి తప్పిస్తోందని, ఆర్‌ఎస్‌ఎస్ విధానాల్ని దేశమంతటా మూడుమూళ్లుగా వ్యాపింపజేయడానికి కుట్రలు పన్నుతోందని ధర్మేంద్ర ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలపై దేశప్రజలంతా ఒక్కటై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

**నిరుద్యోగంపై గంభీర ఆందోళన:**

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లైనా ప్రతి విద్యార్థికి విద్యార్హతకు తగ్గ ఉద్యోగం లభించకపోవడం దురదృష్టకరమన్నారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి గణాంకాల ప్రకారం దేశంలో నిరుద్యోగం 23.7 శాతానికి పెరిగిందని, ఇది యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుతోందని వివరించారు.

విద్యలో నాణ్యత తక్కువవడం, నైపుణ్యాల లోపం, సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వంటి అంశాలు నిరుద్యోగానికి కారణమవుతున్నాయని పేర్కొన్నారు. యువతకు స్థిర ఉపాధి అవకాశాల కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర యువజన విధానంతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మధు, కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, సభ్యులు కళ్యాణ్, భరత్, సీపీఐ నాయకుడు చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మండలంలో మొదటి స్థానంలో ప్రదీప్ యాదవ్

- 553 మార్కులతో మెరిసిన కూరేళ్ల గ్రామ విద్యార్థి

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు:**

కోహెడ మండలం కూరేళ్ల గ్రామానికి చెందిన ఇట్టవేణి ప్రదీప్ యాదవ్ పదవ తరగతి పరీక్షల్లో 553 మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించాడు. ఇతను ఇట్టవేణి శారద, ఐలయ్య యాదవ్ దంపతుల కుమారుడు. కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తూ చదువులో అసాధారణ ప్రతిభ కనబరిచిన ప్రదీప్‌ను ఆయన నివాసానికి చేరుకొని కోహెడ మండల యాదవ సంఘం తరపున ఘనంగా సన్మానించారు. సంఘ అధ్యక్షుడు పలుమారు సంతోష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అమ్ముల ఉపేందర్ యాదవ్, మండల సభ్యులు లెంకల సంపత్ యాదవ్, ఇట్టవేణి ఓంకార్ యాదవ్, ఇట్టవేణి రాజు తదితరులు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో ప్రదీప్ ఉన్నత విద్యలో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు,ప్రతిష్ఠలు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# సాయిరాం నగర్‌లో రూ.64 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం

- పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**



చిలుకనగర్ డివిజన్‌లోని సాయిరాం నగర్ కాలనీలో రూ.64 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ — "డివిజన్‌లో అన్ని కాలనీలు, బస్తీలకు అవసరమైన నూతన రోడ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేస్తున్నాం. ప్రస్తుతం జరుగుతున్న సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి. లేకపోతే కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, టీఆర్ఎస్ నాయకులు కొకొండ జగన్ ముదిరాజ్, ఏదుల కొండల రెడ్డి, కొల్లూరి శ్యామ్, కాలనీవాసులు సుబ్బారావు, డాక్టర్ సురేష్ వర్మ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా హన్మకొండలో నిరసన

- రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ
- పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హన్మకొండ, మే 3 (తెలంగాణ ముచ్చట్లు):**

వక్ఫ్ బోర్డు చట్టంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సవరణలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో హన్మకొండలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ నుండి జక్రియా ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో



పాల్గొన్న నాయకులు "హిందూస్తాన్ జిందాబాద్", "సెక్యులరిజం జిందాబాద్" అనే నినాదాలతో గట్టిగా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మత సోదరత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని ఈ సందర్భంగా పలువురు నేతలు హితవు పలికారు.




ఈ సందర్భంలో మాట్లాడిన డా.కడియం కావ్య మాట్లాడుతూ, "వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు ముస్లిం మైనారిటీల హక్కులను హరించే దిశగా ఉంది. ఇది లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం చేపట్టిన మతోన్మాద చర్యలలో ఒకటిగా భావించవచ్చు. మైనారిటీల ఆస్తుల్ని కేంద్రం నియంత్రించాలనే ఉద్దేశంతో వక్ఫ్ చట్టాన్ని మారుస్తోంది. ఇది ముస్లింలపై కక్ష సాధింపు చర్యకు నిదర్శనం," అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ స్థాపన దశ నుండే లౌకికత్వానికి కట్టుబడి ఉన్నదని, ఇటువంటి చట్టాలను తాము బలంగా వ్యతిరేకిస్తున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యవాదులు, మతపరమైన సామరస్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఇటువంటి ప్రయత్నాలను ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మతపెద్దలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమం శాంతియుతంగా కొనసాగింది.

# ఘనంగా మెపా డైరీ ఆవిష్కరణ

- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజ్'లు ఐక్యతతో పని చేయాలి
- ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం
- మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్
- మెపా ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్



**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

ములుగు జిల్లా కేంద్రంలోని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో మెపా వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్ అధ్వర్యంలో ఘనంగా మెపా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ విచ్చేసి డైరీ ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా అచ్చునూరి కిషన్ ముదిరాజ్,బండి రాజు ముదిరాజ్ సంయుక్తంగా మాట్లాడుతూ మెపా అనేది విద్యా,ఉద్యోగ,సాధికారత కోసం స్థాపించమని,ఇందులో చేపలు పట్టే ప్రతి ముదిరాజ్ బిడ్డ,మరి ఏ ఇతర పనులు చేసే జాతి బిడ్డలు,యువత అందరూ భాగస్వాములే అని తెలిపారు.అలాగే ముదిరాజ్ యువత, విద్యార్థుల సంక్షేమం కోసం మెపా ఎళ్ళవేళల పని చేస్తుందని,రాజ్యాధికారం కోసం జాతి బిడ్డలందరూ ఐక్యతతో పని చేయాలని, రానున్న స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజ్'ల జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్,మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు ముదిరాజ్,అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కూమార్ ముదిరాజ్,మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్,మెపా వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్,మెపా టీమ్ సభ్యులు కుక్కల కౌశిక్ ముదిరాజ్,శ్రావణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే చేపట్టాలి

- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**ఉప్పల్,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ నుంచి యాదాద్రి, వరంగల్ మార్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉప్పల్ సమీపంలో ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ (ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణాన్ని ప్రారంభించింది. కానీ ఈ ప్రాజెక్టు పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయనిరాకరణ కారణంగా తీవ్ర జాప్యం ఏర్పడిందని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు,శనివారం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయడం కొరకు కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి, కాంట్రాక్టర్ను దారిలో పెట్టాలి, జిహెచ్ఎంసి మెడలు వంచాలని మాజీ ఎమ్మెల్యే ప్రభా




కర్ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం నితిన్ గడ్కరీ స్వయంగా మంజూరు చేసిన ప్రాజెక్టు. ఇది.అంతేకాకుండా,గడ్కరీ స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు కూడా ఇదే.ప్రధాని నరేంద్ర మోదీ ఉప్పల్ అభివృద్ధికి రూ.600 కోట్లు కేటాయించారు. కేంద్రం రూ.600 కోట్లు ఇవ్వగా, జీహెచ్ఎంసీకి అవసరమైన స్ట్రీట్ లైట్స్ వాటర్ లైన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరేళ్లు ఆలస్యం చేసింది.రాష్ట్ర ప్రభుత్వ సహాయనిరాకరణకు ఉదాహరణ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం అనుమతులు ఇచ్చే సమయంలో భూసేకరణను 6 నెలల లోపు పూర్తి చేయాలని షరతుతో శంకుస్థాపన జరిగింది.కానీ అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పలు రంగాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారు,కరెంట్ స్తంభాలు తొలగించడంలో జాప్యంసీవరేజ్ లైన్లు తొలగించడంలో అలసత్వంవాటర్ పైపులైన్ల విషయంలో నిర్లక్ష్యంనష్టపరిహారం చెల్లింపులో జాప్యంగతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు,జీహెచ్ఎంసీ ఈ పనులకు సహకరించలేదు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మొద్దునిద్ర వహిస్తూ ఉప్పల్ జంక్షన్ అభివృద్ధిలో జాప్యం చేస్తోంది. గతంలో మంత్రి కేటీఆర్ను నిలదీసిన తర్వాతే ఉప్పల్లో కొన్ని స్తంభాలు,ఇతర కట్టడాలు తొలగించబడ్డాయి.మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్ వస్తున్నారు.ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఒత్తిడి తెచ్చి, ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి,ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉంది,ఉప్పల్లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీనిర్వహించారు.ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు, గొరిగే కృష్ణ,రావుల బాలకృష్ణ గౌడ్,శ్రీనివాస శర్మ,దేవసాని బాలచందర్,బొంగు రమేష్ గౌడ్,రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, రేవు నరసింహ,కొల్లు బాల్ రాజ్,ఏసూరు యాదగిరి, పోతగోని గోపాల్ గౌడ్,బిజెపి డివిజన్ అధ్యక్షులు రాం ప్రదీప్,సంతోష్ గుప్తా,శాంతి కిరణ్,సంధ్యా రెడ్డి,బోరంపేట మురళి,వర్కల రాజేందర్ గౌడ్,ఉప్పు శంకర్,రాము యాదవ్,సంఘీ స్వామి, సంపత్,చంద్రయ్య,జ్యోతి,మేనక,సీనియర్ బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# ఉప్పల్‌లో వైష్ణవి గ్రాండ్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం

- తవిడబోయిన గిరిబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**



ఉప్పల్ మెయిన్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన వైష్ణవి గ్రాండ్ ఫుడ్ కోర్ట్ భవనాన్ని రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు శనివారం భవ్యంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ఫ్యామిలీతో కలిసి తినేందుకు మంచి, శుభ్రమైన వాతావరణంలో ఉండే ఫుడ్ కోర్టుల అవసరం ఉందని, అలాంటి అవసరాన్ని తీర్చే విధంగా ఈ వైష్ణవి గ్రాండ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

కుటుంబ సమేతంగా వస్తున్న వినియోగదారులకు రుచికరమైన భోజనాలను అందించడమే లక్ష్యంగా ఈ ఫుడ్ కోర్ట్‌ను అభివృద్ధి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగింపున విశిష్ట అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బజాజ్ జగన్నాథ్ గౌడ్, టీ. ప్రవీణ్, మైస నవీన్, బజార్ పద్మారావు గౌడ్, షామీర్పేట హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష రాసి వస్తుండగా రోడ్డు ప్రమాదం.. అక్కాచెల్లెళ్లు దుర్మరణం

- కూతుళ్ల కడసారి చూపులకు నోచుకోకుండా మలేషియాలో చిక్కుకుపోయిన తండ్రి
- రెడ్డి నాయక్ కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్, జాన్సన్ నాయక్

**నిర్మల్ , మే 3 (తెలంగాణ ముచ్చట్లు):**



పరీక్ష రాసి ఇంటికి తిరిగి వస్తుండగా జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన నిర్మల్ జిల్లా పెంబి మండలం లోతర్య తండాలో తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన బాణావత్ సుగుణ, రెడ్డి నాయక్‌ల కుమార్తెలు మంజుల (17), అశ్విని (19) హైదరాబాద్‌లో జరిగిన ఎఫ్ సెట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష అనంతరం వారు ప్రయాణిస్తున్న కారు ఓ కల్వర్టును ఢీకొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఘటనపై గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మృత్యువుకు శిక్షణ ఇచ్చేంత అరుసయ్యే ఈ దుర్ఘటన కుటుంబాన్ని కూలదోస్తోంది. మరణించిన బాలికల తండ్రి రెడ్డి నాయక్ గత మూడేళ్లుగా మలేషియాలో ఉపాధి కోసం ఉన్నాడు. అక్కడ కంపెనీ మోసానికి గురై, ప్రస్తుతం కూలిపనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ విషాద వార్త విని కూతుళ్లను కడసారి చూడలేకపోతున్నానని విలపించాడు. తిరిగి స్వదేశానికి రావాలన్న తాపత్రయం ఉన్నా, ఆర్థికంగా ఏ మాత్రం స్తోమత లేనని కన్నీటి మడుగులో తల్లడిల్లాడు.

ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ వెంటనే స్పందించి, రెడ్డి నాయక్‌తో ఫోన్ ద్వారా మాట్లాడారు. కూతుళ్లను కనీసం చివరిసారైనా చూసే అవకాశాన్ని కల్పించేందుకు ఆయన ఆదేశాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు సమాచారం. అవసరమైన పాస్‌పోర్ట్, విమాన టికెట్ల సహా మలేషియాలోని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ రెడ్డి నాయక్‌ను త్వరితగతిన స్వదేశానికి తీసుకొచ్చే కసరత్తు జరుగుతోంది.

అంతేకాకుండా, ఖానాపూర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ మృతుల కుటుంబాన్ని పరామర్శించి, చివరి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుటుంబానికి ప్రభుత్వ స్థాయిలో సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకే రోజు అక్కాచెల్లెళ్లను కోల్పోయిన ఈ కుటుంబంపై గ్రామస్థులు తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆత్మగౌరవంతో జీవించాలనుకున్న తండ్రికి, ఉన్నత విద్యకు తాపత్రయపడ్డ కూతుళ్లకు ఈ విధంగా ముగింపు రావడం ప్రతి ఒక్కరి మనసును కలిచేస్తోంది.

# పిల్లల్లో క్రమశిక్షణకు విబిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుంది

- పాపిరెడ్డి నగర్ అధ్యక్షులు చంద్రారెడ్డి

**కూకట్ పల్లి,తెలంగాణ ముచ్చట్లు:**



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్లోని ఫిలడెల్ఫియా ప్రార్థన మందిరంలోపది రోజులపాటు వి.బి.ఎస్,సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన ర్యాలీలో పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి పాల్గొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, మంచి క్రమశిక్షణ, మంచి అలవాట్లు,దేవుని యందు భక్తి, తల్లిదండ్రులకు విధేయత,సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చేటువంటి విద్యార్థులుగా మంచి క్రమం నేర్చుకోవడానికి విబిఎస్ ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి పాస్టర్ సల్మాన్, నాయకులు తెట్టెబావి ఆనంద్, సంఘపెద్దలు ఇజ్రాయిల్,రాజ్ కుమార్,బాలకృష్ణారెడ్డి, ప్రసంగి,ప్రేమయ్య,దయాకర్, కోర్నేలు,కల్పన తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

**జహీరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేసి ఆర్థిక సహాయాన్ని అందించారు. రంజుల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని 600 మార్కులకు గాను 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థినిలు వినాయక,ఎం. భవాని, ఫర్హీన్ లకు యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ శాలువాలతో సన్మానం చేసి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షించదగ్గ విషయం అన్నారు.భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. గ్రామస్తులంతా పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైజ్యనాథ్,రవీందర్ రెడ్డి,బాబు,మాజీ ఎంపిటిసి ఖలీల్,నాయకులు చంద్రన్న, గుండారెడ్డి,రాజు,మల్లేష్, రవి,శశి,షబ్బీర్,మస్తాన్, సర్దార్,ఎల్లారెడ్డి,మల్లారెడ్డి, దత్తు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నానో సింగ్ రాథోడ్,ఉపాధ్యాయులు నరసింహారెడ్డి,నిజాముద్దీన్, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చింతనిప్పు నరసింహారావుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ పరామర్శ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతనిప్పు నరసింహారావును ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఖమ్మంలోని నరసింహారావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. శస్త్ర చికిత్స జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, చింతనిప్పు కృష్ణ చైతన్య, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను పర్యవేక్షించిన ఏపీపీసీ ఆఫీసర్లు

**జహీరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



వివేకానంద ఇనిస్ట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మహిళా సశక్తికరణ నైపుణ్య అభివృద్ధి శిక్షణ మూడో విడత కార్యక్రమం కొనసాగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి పర్యవేక్షించడానికి (ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివ్ కౌన్సిల్) ఆఫీసర్ ప్రకాష్,ఏపిపిసి కోఆర్డినేటర్ ఆఫీసర్ సత్యం విచ్చేసి జహీరాబాద్ లో 90, పస్తపూర్ లో 60,న్యాల్కల్ లో 60, పైడిగుమ్మల్ 30, మంది కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్నట్టు తెలిపారు.మొత్తంగా మూడవ విడత లో 240 మంది మహిళలకు కుట్టు మిషన్లను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. పర్యవేక్షించడానికి వచ్చిన ఆఫీసర్స్ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇస్తున్నటువంటి వారితో మాట్లాడడం శిక్షణలో నేర్చుకున్నటువంటి వాటిని అడగడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కొత్తకాపు సురేందర్ రెడ్డి, ప్రాజెక్టు కో డైరెక్టర్ రామచందర్ రెడ్డి పాల్గొన్నారు,

# వేచరేణి ఎల్ల దాసు నగర్ సంఘటనను ఖండించిన బీజేపీ

- హనుమాన్ విగ్రహ ధ్వంసంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్

**జనగామ, మే 3 (తెలంగాణ ముచ్చట్లు):**



వేచరేణి గ్రామంలోని ఎల్ల దాసు నగర్‌లో ఇటీవల హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దురదృష్టకర సంఘటనను ఖండిస్తూ, బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ మాట్లాడుతూ--- హనుమాన్ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఒక వ్యక్తి మద్యం మత్తులో హనుమాన్ సహా ఇతర హిందూ దేవతల విగ్రహాలను కాళ్లతో తన్ని అవమానపరిచినందున స్థానిక ప్రజలు, భక్తులు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ ఘటనకు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉద్దేశపూర్వకంగా ఈ సంఘటనను బీజేపీపై బురద చల్లే అవకాశంగా మార్చుకుంటూ, హిందువుల ఐక్యతను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా పనులు చేస్తున్నాయన్నారు. బీజేపీ దళితుల, బడుగు బలహీన వర్గాల పార్టీగా నిరుపేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని, దళితుణ్ని రాష్ట్రపతి పదవికి అందించిందే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బీజేపీ ఎప్పటికీ కులాన్ని కాదు, కృషిని ప్రోత్సహించేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్, కేవీఎల్ఎన్ రెడ్డి, ఆరుట్ల దశమంతరెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య, భువనగిరి పార్లమెంటు కన్వీనర్ కొంతం శ్రీనివాస్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం సురేందర్, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కుర్రారం బాలనరసయ్య, బంగారు మహేష్, తోకల ఉమారాణి, దండ్యాల లక్ష్మారెడ్డి, బూర్గోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం: ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మైనర్లకు వాహనాల ఇచ్చినందుకు ఏడుగురు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా గౌరవ శ్రీమతి బి. నాగలక్ష్మి గారు (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల ఐదు వందల రూపాయలు విధించినట్లు తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన

**మాజీ మంత్రి వర్యులు వనమా, మాజీ ఎమ్మెల్యేలు తాటి, మెచ్చా లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన నామ**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతగా పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు లతో కలిసి పలు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ముందుగా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లో మాజీ మంత్రి వర్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లిన ఆయనకు వనమా పుష్పాగుచ్ఛం ఇచ్చి, శాలువ తో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుండి పాల్వంచ రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం కుమారుడు సాయి చరణ్ వివాహం సాయి రుచిత తో ఇటీవల జరగగా పాండురంగాపురం గ్రామంలోని వారి నివాసానికి వనమా వెంకటేశ్వరరావు తో కలసి వెళ్లి నూతన వధూవరులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు అలానే పాల్వంచ పట్టణం, ఇందిరా నగర్ కాలనీ వాస్తవ్యులు మాలంపాటి గోవిందరావు మాతృమూర్తి పాపమ్మ ఇటీవల మరణించారు కాగా శనివారం నాడు జరిగిన పాపమ్మ దశదిన కర్మకు హాజరై పాపమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డి పల్లి మండలం లో స్థానిక మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు లతో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ముందుగా అబ్బుగూడెం గ్రామానికి చెందిన పైడిమర్ల శ్రీనివాస రెడ్డి కుమారుడు సాయి తేజ రెడ్డి వివాహం వేంసూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన అలు చెన్నా రెడ్డి సరితల కుమార్తె లక్ష్మితో ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు అనంతరం మండలం బి ఆర్ ఎస్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు తండ్రి వీరబోయిన ఉద్దండు ఇటీవల మరణించగా మద్రిగూడెం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పరామర్శించారు అలానే పలగాని నాగరాజు, కళ్యాణి దంపతుల కుమారుడు ఉదయ్ కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం విదితమే కాగా వారి నివాసానికి మాజీ ఎంపీ నామ వెళ్ళి ఉదయ్ కిరణ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. చిన్న వయసులో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం జరిగిన ఈ పర్యటన బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపింది. ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను నామ ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్ మూర్తి, కొట్టె వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గెల పూజ, మోరంపూడి అప్పారావు, భారత రాంబాబు, సురా వెంకటేశ్వరరావు, రాఘవులు, కొత్తూరు వెంకటేశ్వరరావు, మార్గం గురవయ్య, కాంపల్లి కనకేష్, చందు నాయక్, వీరు నాయక్, సింధు తపస్వి, బట్టు మంజుల, జూపల్లి దుర్గాప్రసాద్, ముత్యాల ప్రవీణ్, శేఖర్, రమేష్, రమణ, తెలంగాణ సురేష్, భూక్యా వీరు నాయక్, ఆనంద్, రామకృష్ణ, ఇక్బాల్, మున్నీర్, రజాక్, సురేష్, లోహిత్ సాయి, అఖిల్ మహర్షి, మురళి శేఖర్, భూపతి శ్రీను, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, బాబురావు, బడికల్ శ్రవణ్, గోపాల్, వెంకటేష్, వేణు, చల్లా రాంబాబు, యాకూబ్, బాదుషా, శివ, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన పాల్వాయి సీతారామారావు నూతన గృహప్రవేశం నిన్న రాత్రి జరిగింది. ఈ సందర్భంగా శనివారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి ప్రత్యేకంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాదరావు, దనాల శ్రీకాంత్, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సూతగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం క్యాంపు నిర్వహించిన సుభానికి సన్మానం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**




చింతకాని మండలం నేరడ గ్రామ లో రెండు సార్లు తలసేమియా పిల్లలు కోసం బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెట్టి అనేక మందితో బ్లడ్ డొనేషన్ చేయిచ్చి తలసేమియా పిల్లలుకి అండగా ఉన్నా షేక్ సుభాని కి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ సుభాని లాంటి యువకులు ప్రతి ఒక్కరిలో ముందుకొచ్చి ప్రతి గ్రామాల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తల సేమియా పిల్లలకు మరియు రక్తం అవసరం ఉన్న వాళ్ళకి రక్తం అందించే కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ ఈ అవార్డు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ప్రతి ఒక్కళ్ళు తల సేమియా పిల్లల కోసం రక్తదానం చేసి తమ వంతు బాధ్యత ను నిర్వహించాలని ఆయన కోరారు. తాను కూడా ముందు ముందు అనేక రక్తదాన శిబిరాలను నిర్వహించి తల సేమియా పిల్లలకు సహాయపడతానని ఆయన అన్నారు.

# చందనాకి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కుమార్తె మాలోత్ చందనాకి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి హర్షం వ్యక్తం చేశారు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్య నిత్యం ఉంటూ ప్రజా సేవ చేయడంలో ముందుంటున్నారని వారు అభిప్రాయపడ్డారు వారి కుమార్తె కూడా పేదవారికి అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వారు అభినందనలు తెలిపి వారు నిత్యం వైద్య సేవలు అందించాలని కోరారు



# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం...

- **డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు**
- **బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సి.ఎం.**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, బోనకల్ మండలం లక్ష్మీపురంలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం అందించడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బ్రాండ్ గా ఉన్నటువంటి యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసుకుని, వీటి ద్వారా లక్షలాది విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని, ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థుల ను తీర్చిదిద్దేందుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు.

యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే హాస్యాస్పదం చేశారని, ప్రకటనలకే పరిమితం కాకుండా సంకల్ప బలంతో ముందుకు తీసుకుని వెళ్లాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుగా 58 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందని అన్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు డిమాండ్ పెరిగిందని, ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల మంజూరుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. 105 పాఠశాలల నిర్మాణ పనులు అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేశామని, కనీసం 25 ఎకరాలలో విస్తారంగా ఈ గురుకులాలు నిర్మిస్తున్నామని, వీటిలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, మంచి నైపుణ్యం, ప్రావీణ్యాలు గల ఉపాధ్యాయులను ఇక్కడ నియమిస్తామని, నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా శిక్షణ అందిస్తామని అన్నారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా 105 స్కూల్ ల కొరకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఈ పాఠశాలలను నిర్మించనున్నామని అన్నారు. భవిష్యత్తులో దేశంలోని ప్రతి రాష్ట్రం మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడి విద్యను మోడల్ స్టడీ చేసే విధంగా ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి రూపాయి పోగు చేసి ప్రజల భవిష్యత్తు మెరుగు పరచడం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యా శాఖ ఇఇ విన్సెంట్ రావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, బోనకల్ తహసీల్దార్ పున్నచందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు,:** నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు. నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనంద మైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:.** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజేన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు.నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదించాలని అన్నారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. ఎస్టిపి ద్వారా శుద్ధి చేసిన మురుగు నీటినీ మనం ఖమ్మం నగరంలో గార్డెనింగ్, మొక్కల పెంపకం, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లపై మనకు కమాండ్ ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక ధాన్యం కొనుగోలు సమస్యలు అధికంగా ఉన్నాయని, అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లోజరుగుతున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెగ్యులర్ గా పత్రికల్లో వార్తలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఆర్ & బీ, పంచాయతీ రోడ్లకు ఇరు వైపులా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, పాత సామాను పూర్తిగా తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నగరంలో జరిగే పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు .ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి.ఓ., ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఉత్కంఠ పోరులో ఆర్సీబీ విజయం







కోహ్లి ఉన్న బెంగళూరు, ధోని ఆడుతున్న చెన్నై మధ్య మ్యాచ్ ఎలా జరిగితే బాగుంటుందో అలా జరిగిందీ మ్యాచ్. పెద్ద స్కోర్లు... మెరుపు ఇన్నింగ్స్‌లు, ఆఖరి ఓవర్ ఉత్కంఠ ఇవన్నీ కలగలిపి ప్రేక్షకులకు క్రికెట్ విందు ఇచ్చిన ఐపీఎల్ పోరులో యశ్ దయాళ్ ఆఖరి 3 బంతులే చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించాయి. 3 బంతుల్లో 6 పరుగులు చేయాల్సిన చెన్నైకి యశ్ చెక్ పెట్టి 3 సింగిల్సే ఇవ్వడం విశేషం. ఒత్తిడిని జయించిన అతని బౌలింగే చివరకు బెంగళూరును 2 పరుగుల తేడాతో గెలిపించింది.

ముందుగా ఆర్‌సీబీ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగుల భారీ స్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రొమారియో షెఫర్డ్ (14 బంతుల్లో 53 నాటౌట్; 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) ఉప్పెనల్లే ఉరిమాడు. ఓపెనర్లు కోహ్లి (33 బంతుల్లో 62; 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), జాకబ్ బెథెల్ (33 బంతుల్లో 55; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) దంచేశారు. తర్వాత చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేసి ఓడింది. ఆయుశ్ మాత్రే (48 బంతుల్లో 94; 9 ఫోర్లు, 5 సిక్స్‌లు), జడేజా (45 బంతుల్లో 77 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడారు.

**బెథెల్, కోహ్లిల 'పవర్' ప్లే**

బెంగళూరు ఓపెనర్లు బెథెల్, కోహ్లి మెరుపులు మెరిపించడంతో 'పవర్ ప్లే' పరుగెత్తిపోయింది. ఇద్దరి జోరుకు 4.3 ఓవర్లలోనే జట్టు స్కోరు 50 దాటింది. 6 ఓవర్లలో 73/0 స్కోరు చేసింది. బెథెల్ 28 బంతుల్లో అర్ధసెంచరీ సాధించాడు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 97 పరుగులు జతచేశారు. ఆ తర్వాత కోహ్లి 29 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేసుకున్నాడు.

**ఒకే ఓవర్లో 33 పరుగులు...**

18 ఓవర్లలో స్కోరు 159/5. ఆ తర్వాత ఒకే ఒక్కడి వీరబాదుడుతో స్టేడియమంతా ఊగిపోయింది. ఖలీల్ వేసిన 19వ ఓవర్లో ప్రతీ బంతిని దంచికొట్టిన షెఫర్డ్ 4 సిక్స్‌లు, 2 బౌండరీలతో 32 పరుగులు (6, 6, 4, 6, 6 నోబాల్, 0, 4) బాదేశాడు. నోబాల్‌తో కలిపి మొత్తం 33 పరుగులు వచ్చాయి. పతిరణ వేసిన ఆఖరి ఓవర్లో కూడా షెఫర్డ్ దంచుడుకు 4, 0, 4, 6, 6లతో 21 పరుగులు వచ్చాయి. ఈ రెండు ఓవర్లలోనే 54 పరుగులు వచ్చాయి.

**చెన్నై శరవేగంగా...**

సూపర్‌కింగ్స్ పరుగుల వేట మూడో ఓవర్ నుంచి ఊపందుకుంది. భువనేశ్వర్ నాలుగో ఓవర్లో ఆయుశ్ 5 ఫోర్లు, ఓ సిక్స్‌తో 26 పరుగులు వచ్చాయి. 4.1 ఓవర్లలో జట్టు స్కోరు 50 దాటింది. స్వల్ప వ్యవధిలో షేక్ రషీద్ (14), స్యామ్ కరన్ (5) అవుటైనా... ఆయుశ్‌కు జడేజా జతయ్యాక చెన్నై శరవేగంగా లక్ష్యం వైపు సాగిపోయింది. 25 బంతుల్లోనే ఆయుశ్ ఫిఫ్టీ పూర్తయ్యింది. 29 బంతుల్లో అతని అర్ధసెంచరీ సాధించాడు.

ఆయుశ్ జోరుకు ఇన్‌గిడి కళ్లెం వేయగా, మరుసటి బంతికి బ్రెవిస్ (0) ఎల్బీ అయ్యాడు. అక్కడినుంచి ఫలితం ఇరు జట్లతో దోబూచులాడింది. యశ్ దయాళ్ 2 సింగిల్స్ ఇచ్చి ధోని (12)ని అవుట్ చేశాడు. శివమ్ దూబె (8 నాటౌట్) వచ్చీ రాగానే సిక్సర్ బాదాడు. నోబాల్ కావడంతో అదనంగా మరో పరుగు, ఓ బంతి కలిసొచ్చినా...దయాళ్ ఆఖరి 3 బంతుల్ని అద్భుతంగా వేయడంతో దూబే, జడేజాలు సింగిల్స్ మాత్రమే తీయగలిగారు.



# టీ20ల్లో సాయి సుదర్శన్ ప్రపంచ రికార్డు

టీ20ల్లో గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ 2025లోనూ తన బ్యాటింగ్ తో సత్తా చాటుతున్నాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. దీంతో టీ20ల్లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో ఒక్క మ్యాచ్ లో కూడా డకౌట్ కాకుండా రెండు వేల పరుగులు చేసిన తొలి క్రికెటర్ సాయి సుదర్శన్ అరుదైన ఘనతను సాధించాడు. నిన్న రాత్రి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో సుదర్శన్ ఈ ఫీట్ నెలకొల్పాడు. అంతేకాదు, టీ20ల్లో భారత్ తరుపున అత్యంత వేగంగా 2 వేల పరుగులు చేసిన క్రికెటర్ గానూ సాయి రికార్డు నెలకొల్పాడు. కేవలం 54 ఇన్నింగ్స్ లో ఈ ఫీట్ సాధించి సాయి సుదర్శన్ తొలి స్థానంలో ఉండగా.. 59 ఇన్నింగ్స్ లో ఈ ఘనత సాధించిన సచిన్ టెండూల్కర్ రెండో స్థానంలో నిలిచారు. ఓవరాల్ గా సాయి రెండో స్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా బ్యాటర్ మార్ష్ మొదటి స్థానంలో ఉన్నాడు. కాగా, నిన్న జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ గుజరాత్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. శుభ్‌మన్ గిల్(76), జోస్ బట్లర్(64), సాయి సుదర్శన్(48)లు బ్యాటింగ్‌తో చెలరేగడంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన సన్‌రైజర్స్ జట్టును గుజరాత్ బౌలర్లు 186/6 పరుగులకే కట్టడి చేశారు. సన్‌రైజర్స్ బ్యాటర్లలో అభిషేక్ శర్మ(74) తప్ప మరెవరూ రాణించలేక పోయారు. ట్రావీస్ హెడ్(20), హెన్రిచ్ క్లాసెన్(23), నితీశ్ రెడ్డి(20)లు తక్కువ స్కోరుకే ఔటయ్యారు. గుజరాత్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ రెండేసి వికెట్లు పడగొట్టగా.. ఇశాంత్ శర్మ, కోయెట్జి తలో వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో పాయింట్స్ టేబుల్ లో గుజరాత్ రెండో స్థానానికి చేరుకుంది.

# బెన్ స్టోక్స్‌కు పగ్గాలు

జింబాబ్వేతో జరిగే ఏకైక టెస్టుకు ఇంగ్లండ్‌వేల్స్ క్రికెట్ బోర్డు జట్టును ప్రకటించింది. 13 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును శుక్రవారం వెల్లడిరచింది. సీనియర్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్‌కు పగ్గాలు అప్పగించిన ఇసిబి.. 27 ఏళ్ల పేసర్ సామ్ కుక్‌కు తొలిసారి జాతీయ జట్టులో చోటు కల్పించింది. కుక్‌తో పాటు జోర్డాన్ కాక్స్‌ను కూడా ఈ మ్యాచ్‌కు ఎంపిక చేసిన సెలక్టర్లు.. జోష్ టంగ్‌కు కూడా తిరిగి పిలుపునిచ్చారు. కాగా కౌంటీ క్రికెట్‌లో సామ్ కుక్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఎస్సె.క్స్‌పేస్ బౌలర్ కౌంటీల్లో ఇప్పటికే 318 వికెట్లు తీశాడు. అదే విధంగా ఇంగ్లండ్ లయన్స్ తరఫున ఆస్ట్రేలియాఎ జట్టుతో మూడు మ్యాచ్‌లలో కలిపి సామ్ కుక్ 13 వికెట్లు పడగొట్టాడు. జోర్డాన్ కాక్స్ 2024లో న్యూజిలాండ్‌తో నవంబర్ నాటి మ్యాచ్‌లో ఆడాల్సి ఉండగా.. ప్రాక్టీస్ సెషన్‌లో కుడిచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో అప్పుడు అవకాశం కోల్పోయాడు. జోష్ టంగ్ విషయానికొస్తే.. 2023లో ఆస్ట్రేలియాతో యాషెస్ సిరీస్‌లో భాగంగా లార్డ్స్ టెస్టు తర్వాత మళ్లీ జాతీయ జట్టుకు ఆడలేదు. కాగా స్వదేశంలో జింబాబ్వేతో టెస్టుతో కెప్టెన్ బెన్ స్టోక్స్ తిరిగి ఆటలో అడుగు పెట్టనున్నాడు. 33 ఏళ్ల స్టోక్స్ గత కొంతకాలంగా గాయాల బారినపడి కోలుకున్నాడు. మే 2225 వరకు సొంతగడ్డపై ఇంగ్లండ్ జింబాబ్వేతో నాలుగు రోజుల టెస్టు మ్యాచ్ ఆడనుంది.



# గాయంతో మైదానం వీడిన సీనియర్ పేసర్..



ఐపీఎల్ 2025లో ఇప్పటి వరకు గుజరాత్ టైటాన్స్ తరఫున 7 మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు తీసిన ఇషాంత్ శర్మ గాయం పాలయ్యాడు. దీంతో మంచి జోరుమీదున్న ఆ జట్టు విజయాల మీద ఆయన గాయం ఎఫెక్ట్ చూసే అవకాశముంది. శుక్రవారం %ూRన%పై గెలిచినప్పటికీ, మళ్లీ విజయం సాధించిన Gు కు ఈసారి ఆందోళన కలిగించిన విషయం.. జట్టులో అత్యంత అనుభవజ్ఞులైన బౌలర్లలో ఒకరైన ఇషాంత్ శర్మ తన ఎడమ కాలు గాయంతో మ్యాచ్ చివరి ఓవర్లో మైదానాన్ని వదలాల్సి వచ్చింది. ఈ ఘటన రెండో ఇన్నింగ్స్‌లో చోటుచేసుకుంది. అప్పటికే గుజరాత్ విజయం దాదాపుగా ఖరారైన వేళ, ఇషాంత్ తన ఫాలోత్రూ సమయంలో కింద పడిపోవడంతో కాలికి దెబ్బ తగిలింది. గాయం తర్వాత, ఫిజియో సపోర్ట్ స్టాఫ్ సహాయంతో ఇషాంత్ మైదానం నుంచి వెళ్లిపోయాడు. మిగిలిన ఓవర్‌ను స్పిన్నర్ ఆర్ సాయి కిషోర్ పూర్తి చేశాడు. చివరికి శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని Gు జట్టు 38 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇషాంత్ శర్మ 3.2 ఓవర్లలో 1 వికెట్ తీసి 35 పరుగులు ఇచ్చాడు. ప్రస్తుతం గాయం స్వభావం లేదా తీవ్రతపై ఎటువంటి స్పష్టత లేదు. అది కేవలం క్రాంప్ కావచ్చని భావిస్తున్నారు. ఇప్పటివరకు 7 మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు మాత్రమే తీసినప్పటికీ, ఆయన పాత్ర గణాంకాలకంటే మించిందే. ఇతరవైపు, గుజరాత్ టైటాన్స్ 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా అర్హత సాధించింది. వారు పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉండి, ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలివున్నాయి. గ్రూప్ దశలో టాప్ 2లో ఫినిష్ చేసే అవకాశముంది. Iూా 2025 ట్రోఫీ గెలిచే బలమైన అభ్యర్థులలో Gు ఒకటి. ఇక మ్యాచ్ విషయానికొస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం దాదాపుగా 16వ ఓవర్లోనే ఖరారైంది. ప్రసిద్ధ్ కృష్ణ తెలివైన సీమింగ్ డెలివరీతో హైన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేయడంతో గేమ్ Gు వైపు తలకిందులైంది. అయినప్పటికీ, గుజరాత్ ఆటగాళ్లు మ్యాచ్ ముగిసే వరకు పూర్తి ప్రాణంతో ఆడారు. చివరి కానీ ఒక ఓవర్లో, ముహమ్మద్ సిరాజ్ లాంగ్ ఆఫ్ నుండి పరుగెత్తి బౌండరీని అడ్డుకున్నాడు. అదే సమయంలో, చివరి ఓవర్లో రషీద్ ఖాన్ డీప్ మిడ్‌వికెట్ నుంచి పరుగెత్తి క్యాచ్ తీసేందుకు ప్రయత్నించాడు, అయితే క్యాచ్‌కు చాలా దూరంలో ఉండిపోయాడు.



# దక్షిణాఫ్రికాపై శ్రీలంక గెలుపు

మహిళల ముక్కోణపు సిరీస్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టు శుభారంభం చేసింది. ప్రేమదాస స్టేడియంలో దక్షిణాఫ్రికా మహిళలతో జరిగిన లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను శ్రీలంక బౌలర్లు మల్కీ మధరా(4/50), విహాంగ(3/41) రాణించారు. దీంతో దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 235పరుగులే చేసింది. లారా గుడైల్(46), ట్రయాన్(35), లూస్(31)కి తోడు డెర్కేసన్(61) అర్ధసెంచరీతో ఆదుకున్నారు. ఆ లక్ష్యాన్ని శ్రీలంక మహిళల 46.3ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించారు. ఓపెనర్, కెప్టెన్ ఆటపట్టు(6) నిరాశపరిచినా.. పెరీరా(42), గుణరత్నే(29) ఆదుకున్నారు. వీరిద్దరికి తోడు హర్షిత(77), కవిషా దిల్హారి(61) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. దీంతో శ్రీలంక జట్టు 46.3ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 237పరుగులు చేసి విజయం సాధించింది. దక్షిణాఫ్రికా బౌలర్లు మాబాకు రెండు, క్లాస్, క్లార్క్, లూస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్షితకు దక్కింది. ఆదివారం భారత్‌శ్రీలంక జట్ల మధ్య రెండో లీగ్ మ్యాచ్ జరగనుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in